# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

శుక్రవారం | 25 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 3


## లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మెట్ పల్లి,ఏప్రిల్ 24 ( మనం న్యూస్):** ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలానికి చెందిన పలు గ్రామాల కు సంబంధించిన తొంభై లక్షల పదివేళ రూపాయల నాలుగు వందల నలపై రూపాయల. విలువగల 90 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు లబ్ధిదారులకు అందించారు.




వివరాలు మెయిన్ లో

# భూభారతితో... రైతులకు న్యాయం

## కలెక్టర్ పమేలా సత్పతి

- 95 శాతం మంది రైతుల సమస్యలకు పరిష్కారం
- లోటుపాట్లు, తప్పులుంటే సవరించుకోవచ్చు
- నూతన చట్టంతో వెసులుబాటు
- ఉగ్రవాదదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం

-శంకరపట్నం ,మనంన్యూస్



సుల్తానాబాద్ ,మనం న్యూస్


## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

2 లో

- రైతాంగ అభివృద్ధే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం
- గత పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్నారు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

3 లో




రాజన్న సిరిసిల,మనంప్రతినిధి

## రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలి

**భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లోకుష్ యాదవ్**

## వర్షపు నీటి సంరక్షణకు ప్రణాళిక రూపొందించాలి

3 లో

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి**



- కరీంనగర్,మనంబ్యూరో

# రెండోసారి స్టేట్ ర్యాంకు సాధించిన రష్ద ఆఫీఫా

**మెట్ పల్లి ఏప్రిల్ 24 ( మనం న్యూస్ )** పట్టణానికి చెందిన రష్ద ఆఫీఫా షైక్ సాజిద్ , ఫాతిమా ల కూతురు. రాష్ట్రంలో రెండోసారి స్టేట్ రాంక్ సాధించింది. బై పి సి లో ఇంట్గవర్నమెంటల్ ఫస్ట్ ఇయర్ యర్ 440/ 433 స్టేట్ 5వ రాంక్ 2024 , ఇంట్గవర్నమెంటల్ సెకండ్ యర్ 1000/ 983 స్టేట్ 8వ రాంక్ సాధించింది సాధించడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాలేజి యాజమాన్యం మరియు పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.




# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ సంరక్షణకై పాదయాత్ర

- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి**




**మెట్ పల్లి, ఏప్రిల్ 24 ( మనం న్యూస్):** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో. భాగంగా రాజ్యాంగ సంరక్షణకై గురువారం. మండలంలోని బండలింగాపూర్, రాజేశ్వరావుపేట,గ్రామలలో పాదయాత్ర పాదయాత్ర చేసినట్లు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరిమహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ దేవాలయ చైర్మన్ ఏనుగు రామానుజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జంగా స్వామి, గుడూరు తిరుపతి, ఏ భూమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిట్ రాజేందర్ , యూత్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్,ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి విజయ్ ,రాజు ,మనోజ్ ,మల్లయ్య, విశ్వతేజ్ ,సత్తయ్య, తుకారం ,చిన్నారెడ్డి, మారు ప్రతాప్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి జాతరకు రావాలి

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కు ఆహ్వానం**

**మల్లాపూర్, ఏప్రిల్ 24 ( మనం న్యూస్):** మండలంలోని ముత్యంపేట గ్రామంలో. జరగబోయే పెద్దమ్మ తల్లి జాతరకు రావాలని. గురువారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. కూన గోవర్ధన్ ను వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో. కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ముత్యంపేట వి డి సి సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు కుతుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ లు ఉన్నారు.



## ఆర్జీ-3 ఏరియా లో పర్యటించిన కార్పొరేట్ స్టోర్స్ జి.ఎం

**రామగిరి ఏప్రిల్ 24 మనం న్యూస్:** సింగరేణి సంస్థ కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా గురువారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి -1, ఓసిపి-2 ఉపరితల గనుల ను సందర్శించారు.రామగుండం-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకట రమణ, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్ లలో యంత్రాల విడిభాగాల ప్రక్రియ విధానం, మెటీరియల్ అప్ కీపింగ్ సంబంధించిన విషయాలపై చర్చించారు. అనంతరం పిట్ స్టోర్స్ ను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంటరీ తగ్గించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, డిజిఎం సిహెచ్ కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ భాస్కర్, చంద్ర శేఖర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వంద సంవత్సరాల గణ చరిత్ర కలిగిన పార్టీ సీపిఐ

- **పార్టీ జెండా ఆవిష్కరించిన అనసూర్య**



**వేములవాడ,ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** వంద సంవత్సరాల సుదీర్ఘమైన గణచరిత్ర కలిగిన పార్టీ అని ముఖ్య అతిథిగా జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి గుంటి.వేణు అన్నారు.గురువారం సీపీఐ పార్టీ వేములవాడ స్థానిక మహాలక్ష్మి వీధిలోని గుమ్మి.పుల్లయ్య భవన్లో సీపీఐ పార్టీ సీనియర్ నాయకురాలు కె.వి.అనసూర్య ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు.సీపీఐ పార్టీ జెండాను అనసూయ ఆవిష్కరించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి గుంటి.వేణు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీపీఐ 100 సంవత్సరాల సుదీర్ఘమైన గణచరిత్ర కలిగిందని, భూమికోసం, భుక్తికోసం,విముక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం పోరాటాలు చేసిందని కొనియాడారు.దేశ స్వతంత్ర పోరాటంలో సైతం ఎనలేని పోరాటాలు కమ్యూనిస్టు పార్టీవని, వేములవాడ ప్రాంతంలో కొండం చెరువు,భూడిది కుంట,పల్లగుట్ట తదితర ప్రాంతాల్లో ఇచ్చిన భూములను బ్లాక్ లిస్టులో పెట్టి లాక్కున్నారని వాపోయారు.పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను కొట్టి కేసులు పెట్టారని వారి కేసులు ఎత్తివేసి పోడు దారులకు పట్టాలు ఇవ్వాలని,రాబోయే రోజుల్లో వార్డ్,గ్రామ,సర్పంచ్,కౌన్సిలర్ లాంటి ఎన్నికల్లో సీపీఐ పార్టీ పోటీలో ఉంటుందని సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి. రాములు అన్నారు.సీపీఐ పార్టీ పేదలు,కార్మికులు,కర్షకులు అందరి కోసం హక్కుల కోసం పోరాడుతోందని ప్రజలు పార్టీ ని ఆదరించి రాబోయే రోజుల్లో సీపీఐ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ పార్టీ కార్యదర్శి గాజుల.పోశెట్టి, అజ్జ.వేణు,శ్రీరాముల. నర్సయ్య రూరల్ మండలం వేములవాడ కార్యదర్శి ,ఎల్ల. దేవరాజు,కోకాపెల్లి.శాంత, శేఖర్, పెంట.మల్లయ్య,పెంట.రాజేష్,పెంబర్.రాజు,నరేష్ సీపీఐ నాయకులు తో పాటు తదితరులు ఉన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- **మండల మాజీ ప్రజాప్రతినిధులు**

**వీణవంక (ఏప్రిల్ 24) మనం న్యూస్:** వీణవంక ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండులా తరలిరావాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు , మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి లు ప్రకటనలో పిలుపునిచ్చారు. మండలంలోని వీణవంక, మండలంలోనీ అన్ని గ్రామాలకు నీరు అందేలా చెక్ డ్యామ్ లు , మానేరు పై కూడా నిర్మించి రైతులకు పుష్కలంగా నీరు అందించిన ఘనత కూడా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దే అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పార్టీగా, పదేండ్లు అధికార పార్టీగా, 16 నెలలు, ప్రతిపక్ష పార్టీగా తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీల సంగతే మర్చిపోయారు . అధికారం వచ్చేదాకా ఒక మాట, వచ్చాక ఒక మాట ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం తీరు. మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ వస్తేనే మా బ్రతుకులు బాగుంటాయని, స్వచ్ఛందంగా రావడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు.27న జరిగే రజతోత్సవ సభకు తరలివెళ్ళడానికి సుమారు100 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు,పార్టీ శ్రేణులు, గ్రామ గ్రామాన బీ ఆర్ ఎస్ జెండాలు ఎగరవేస్తూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే ఈ రజతోత్సవ సభకు మండలం నుండి 6 వేలకు పైగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్ళనున్నట్లు ప్రకటనలో తెలిపారు .

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**

సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్ గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చిం తకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాటకు కట్టుబడి, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గం టల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తావ ని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందిం చగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 65 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయమ్మ కుటుంబానికి 10వేలు అందజేత

- **50కిలోల బియ్యాన్ని అందజేసిన అంగన్వాడి ఉద్యోగులు**



**చిగురుమామిడి, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి ఫస్ట్ సెంటర్ ఆయమ్మ మీనుగుల ప్రమీల(61) ఇటివల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను అందజేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత తెలిపారు.ఈ సందర్భంగా ప్రమీల మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.అనంతరం చిగురుమామిడి అంగన్వాడీ టీచర్లు,ఆయాల తరపున 50కేజీల బియ్యాన్ని ఆయమ్మ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు.ఆయమ్మ ప్రమీల మృతి చాలా బాధాకరమని,గత 25సంవత్సరాలుగా అంగన్వాడి సెంటర్ లో ఆయమ్మగా తన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించి ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ,సంపూర్ణ,ఇందిరా,పద్మ కనకవ్వలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం సదస్సును జయప్రదం చేయాలి



**మంచిర్యాల, 24, ఏప్రిల్, ( మనం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం గౌరవ సలహాదారు నీరటి రాజన్న మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు దేవి సత్యము పిలుపునిచారు . తెలంగాణ బెల్లంపల్లి మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో రాబోవు మే డే సందర్భంగా గోడ ప్రతిని గురువారం ఆవిష్కరించార . ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిల శీను బెల్లంపల్లి మున్సిపల్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు రాళ్ల బండి సురేష్, రామస్వామి, లక్ష్మి, తోట రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మిక వర్గం అందరూ సకాలంలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు .

# కార్పొరేట్ జి.ఎం ( మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) మల్లెల సుబ్బారావుకు సన్మానం

**మంచిర్యాల, 24, ఏప్రిల్, ( మనం న్యూస్):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం కార్పొరేట్ జనరల్ మేనేజర్ (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) మల్లెల సుబ్బారావు ను అధికారులు, ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు . ఈయన ఈనెల 30 తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ అండ్ మినిమం వేజెస్ చైర్మన్ శ జనక్ ప్రసాద్ ,ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ లు ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా తరపున ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, ఏరియ పర్సనల్ డిపార్టుమెంటు డి.జి.ఎం అరవింద్ రావు ,ఇతర అధికారులు ,యూనియన్ నాయకులు పాల్గొన్నారు .



# అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**జన్నారం, ఏప్రిల్ 24(మనంన్యూస్):** మండలంలోని ధర్మారం ఎంపీయూపీఎస్ ప్రభుత్వ అపాఠశాలలో బుధవారం సాయంత్రం వార్షికోత్సవ, విద్యా సంవత్సరం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే పొందుతారని దానికోసం ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తుందని వాటిని వినియోగించుకొని పిల్లలు విద్యాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు విద్యార్థులు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు చాలా చక్కగా ఉన్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడ నడుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా గురుకులాల్లో సీట్లు సాధించిన ఆరుగురు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీనారాయణ ఏఏపిసి చైర్మన్ వొల్లాల శ్రీలత, కొండ్రు జనార్ధన్ ,బాధావత్ ప్రకాష్ నాయక్ సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్ ఎస్బిఐ మేనేజర్ మహేష్, ప్రధానోపాధ్యాయుడు అంబడి సత్తన్న ఉపాధ్యాయులు సాత్పడి నరసయ్య,సాదుల నర్సయ్య, నాగన్న, కృష్ణవేణి ,స్వప్న, కృష్ణవేణి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వర్షపు నీటి సంరక్షణకు ప్రణాళిక రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి వర్షపు నీటి చుక్కనూ ఒడిసిపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వర్షపు నీటి సేకరణ, సంరక్షణ చర్యలపై మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్న తరుణంలో రాబోయే వర్షాకాలంలో వర్షపు నీటి సేకరణ, సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. 200 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ఇండ్లలో నీటి సంరక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వర్షపు నీరంతా నేలలోకి ఇంకేలా ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి చేయాలని అన్నారు. భవనాల అనుమతుల సమయంలో ఇంకుడు గుంతల నిర్మాణ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా చెరువులు, కుంటల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు విషయంలో సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అన్నారు. కొండల ు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లో జాలువారే వరద నీటిని భూగర్భంలోకి ఇంకేలా కందకాల తవ్వకం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, మున్సిపల్ కమిషనర్లు, భూగర్భ జల శాఖ, నీటిపారుదల పంచాయతీరాజ్,శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శంకరపట్నం మీసేవ యూనియన్ ఎన్నిక

- **అధ్యక్షునిగా జూనువాల మురళి ఏకగ్రీవం**



**శంకరపట్నం (ఏప్రిల్ 24 )మనం న్యూస్:** శంకరపట్నం మండలంలోని మీసేవ ఆపరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ తరపున గురువారం మండల అధ్యక్షునిగా జూనువాల మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దుర్గం కిషన్, దాసరి గణేష్, ప్రధాన కార్యదర్శిగా బొంగొని అభిలాష్ గౌడ్, కార్యదర్శిగా క్రాంతి కుమార్, కోశాధికారి పిట్టల రాకేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎన్ రెడ్డి శ్రీనివాస్, టెక్నికల్ కోఆర్డినేటర్ పిన్ రెడ్డి సంపత్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు గొట్టే శ్యామ్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కమిషన్ పెరుగుదల పట్ల యూనియన్ తరపున పోరాడుతామని అతి తక్కువ కమిషన్ మాత్రమే గత పది సంవత్సరాల నుండి ఉండడం వలన జీవనోపాధిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని సంఘం తరపున మా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఫిజియోథెరపిస్టు దుర్మరణం

- **వివాహానికి వెళ్లివస్తూ తిరిగిరాని లోకాలకు**



**జన్నారం, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** తమ బంధువుల వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్న ఫిజియో థెరఫిస్టును రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కభలించింది. జన్నారం ఎస్ఐ రాజవర్దన్ గురువారం తెలిపిన వివరాల ప్రకారం గుడిహత్నూర్కు చెందిన ఉరిమెత జంగుబాబు (30) జన్నారం మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ అసుపత్రిలో ఫిజియో థెరఫిస్టుగా పని చేస్తున్నాడు. గురువారం తమ బంధువుల పెండ్లికని కలమడుగుకు వెళ్లాడు. తిరిగి సాయంత్రం వస్తున్న క్రమంలో కొమ్ముగూడెం వద్ద ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టుకుని ఎగిరిపడ్డాడు. ఈ ప్రమాదంలో జంగుబాబు అక్కడికక్కడే మృతి చెందగా స్కూటిపై ఉన్న ఇందన్పల్లి గ్రామానికి చెందిన వంశీ తీవ్రగాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ రాజవర్దన్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ వంశీని 108 ద్వారా జన్నారం ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల నుంచి ఇంకా ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

# రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలి

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ 28 నాటికి రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలని భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ అన్నారు.గురువారం భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల నివేదిక పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు పొందని రాజకీయ పార్టీ వివరాలను జిల్లా ఎన్నికల అధికారులు సేకరించి ఏప్రిల్ 28 నాటికి భారత ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని సూచించారు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలను మినహాయించి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో జిల్లా ఎన్నికల అధికారులకు ఏప్రిల్ 22 న రిజిస్టర్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వివరాల సేకరణ గురించి మార్గదర్శకాలు జారీ చేశామని, వాటిని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయ పార్టీల అధ్యక్షులకు సమాచారం అందించి ఎన్నికల కమిషన్ నిర్ణీత నమూనా ప్రకారం పార్టీ సంబంధిత వివరాల రిపోర్టు సంతకంతో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.మన దగ్గర ఉన్న వివరాల ప్రకారం గుర్తింపు లేని రాజకీయ పార్టీల అడ్రస్ లో సంబంధిత పార్టీ లేని పక్షంలో ఆ వివరాలను కూడా అందించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

